నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
netisudiksha.online
హనుమకొండ సంపుటి 01 సంచిక 55 మంగళవారం ,జూలై 14, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

**మంచిమాట**

మనం ఆనందంగా ఉన్న సమయంలో మనతో కలసి నవ్విన మనిషిని మర్చిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలసి ఏడ్చిన మనిషిని మాత్రం ఎప్పటికీ మర్చిపోకూడదు.

**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333

### మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ

# సహకారం అవసరం



**హైదరాబాద్ :** పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులు, అనుమతులు రావాల్సిన అంశాలను ఎంపీలకు వివరించి వాటి సాధనకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా హాజరయ్యారు.మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు : రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీలకు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం అవసరమని, ఆర్‌ఆర్‌ఆర్‌కు భూసేకరణ కొలిక్కి వచ్చిందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ఆర్‌ఆర్‌ఆర్ పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు ఐఐఎం వచ్చేలా బీజేపీ ఎంపీలు చొరవ చూపాలని, మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవు : తుమ్మిడిహెట్టి, పోర్ట్ కనెక్టివిటీ రోడ్డుకు అనుమతులు సాధించాలని, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కేంద్రం సహకరిస్తే ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. గోదావరి, కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని, 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చని వెల్లడించారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు.అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలి : పలు జాతీయ రహదారులకు అనుమతులు, నిధులు, ఇతర అనుమతుల సాధనలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ శాఖల వారీగా ఎంపీ అందజేసే అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయనే సమాచారాన్ని సిద్ధం చేసి ఎంపీలకు ఇప్పటికే అందజేశారు. వాటిపై ఇప్పటికే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్లి అనేకసార్లు విజ్ఞప్తి చేసినందున అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలని ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

### ఢిల్లీకి చేరింది కాళేశ్వరం కుస్తీ..!

## ప్రాజెక్టు చుట్టూ పంతం పాలిటిక్స్



**హైదరాబాద్ :** కాళేశ్వరం కాదు, కొంప కొల్లేశ్వరం అని ప్రాసలతో పంచ్‌లతో పొట్టుపొట్టు తిట్టుకు ఒంటున్న పార్టీలు ఇప్పట్లో అలసిపొయ్యేలా కనిపించడం లేదు. నీళ్లొదలండయ్యా బాబూ అని కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర కేటీఆర్ పోరుబాటతో మొదలైంది రాజకీయం. బలీయమైన రైతు ఓటుబ్యాంకును కొల్లగొట్టడం కోసం అధికార ప్రతిపక్షాలు కళాత్మకంగా ఫైటింగ్‌కి దిగేశాయి. దీంతో కొత్తకొత్త కలర్లలోకి మారుతోంది కాళేశ్వరం పొలిటికల్ గ్రౌండ్. కాంగ్రెస్ పార్టీని కార్నర్ చెయ్యడానికి నెత్తురు చిందించేదాకా శ్రమిస్తోంది బీఆర్ఎస్ పార్టీ. ఏ స్పష్టమైన వైఖరీ తీసుకోకపోయినా కాళేశ్వరం బ్లడీపాలిటిక్స్‌లోకి కసిగా ఎంట్రీ ఇచ్చింది తెలంగాణ కమలదండు.తెలంగాణలో ప్రతీ కార్నర్‌లోకీ పాకింది కరువు భయం. ఎండిపోతున్న పంటపొలాలు రైతును వెక్కిరిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభసూచికగా చేసుకోవాల్సిన ఏరువాక పండగైతే పూర్తిగా అటకెక్కింది. కానీ, ఇక్కడ సాగురాజకీయం మాత్రం బహుచక్కగా సాగుతోంది. నీళ్ల నుంచి నెత్తురు వైపు మళ్లింది. బీఆర్ఎస్ నేతల నెత్తురుతో పంటలు పారించాలన్న తరలిరావడమే కాదు, బ్లడ్ ప్యాకెట్స్‌తో రేవంత్ ఇంటికి వెళ్లబోయారు. మీ రక్తదాహం తీర్చుకో.. కానీ, మా రైతన్నలకు నీళ్లివ్వు..! అని ఫ్లెక్సీ మీద రాసిన రాతలు రూలింగ్‌పార్టీని సూటిగా టార్గెట్ చేసినట్టున్నాయి. ఫలితంగా తెలంగాణ భవన్ దగ్గర హైటెన్షన్లు. తోపులాటలు, అరెస్టులు.


### ధవళేశ్వరం బ్యారేజీకి

# 117 కొత్త గేట్లు



**గోదావరి జిల్లా:** గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారిందంటే కాటన్ చొరవే అని సీఎం చంద్ర బాబు అన్నారు. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినా, కాటన్ దొర విగ్రహాలు పెట్టి గౌరవించు కుంటున్నామన్నారు. మూడు జిల్లాల పర్యటన లో భాగంగా సీఎం చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని చారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి టీడీపీ ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు.గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారింది : అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "గోదావరి డెల్టా దేశానికే అన్నపూర్ణగా మారిందంటే కాటన్ చొరవే. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినా, కాటన్ దొర విగ్రహాలు పెట్టి గౌరవించుకుంటున్నాం. నాడు బ్యారేజీ నూతన నిర్మాణానికి మిత్ర కమిటీ సిఫారసు చేసింది. 1970 నుంచి 1980 వరకు నూతన బ్యారేజ్ నిర్మించారు. నాడు నూతన బ్యారేజ్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారు.

### షాబాద్‌లో ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతి



**షాబాద్:** ఆరు హత్యల కేసు నిందితుడు రాజ్‌కుమార్ మృతి చెందాడు. స్థానికులు డయల్ 100కు ఇచ్చిన సమాచారంతో కొత్తూరు మండలం పెంజర్ల వద్ద రాజ్‌కుమార్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. పెంజర్ల నిందితుడు రాజ్‌కుమార్ మేనమామ గ్రామమని పోలీసులు తెలిపారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. రాజ్‌కుమార్ మృతదేహం వద్ద సెల్‌ఫోన్ పోలీసులు గుర్తించారు. హత్యలకు ముందే రాజ్‌కుమార్ ఫోన్‌లో వీడియో రికార్డు చేసుకున్నట్లు గుర్తించారు.

### పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్

# ఓటు బ్యాంకుగా చూశారు



**భద్రాద్రి, జులై 13:** సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల




**హైదరాబాద్, జులై 13 ):** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 ఫలితాలను 2026) (సోమవారం) మధ్యాహ్నం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ చూసుకోవచ్చని తెలిపారు. ఈ ఫలితాల్లో అభ్యర్థుల మార్కులు, అర్హత తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే ౫ా అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం దీజ అభ్యర్థులు 40.36 శాతం, జుబొ అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### షాబాద్ ఆరుగురి హత్యలు

# ప్రభుత్వ హత్యలే



**హైదరాబాద్ :** షాబాద్ మండలంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దారుణంగా హత్యకు గురికావడం అత్యంత హృదయ విదారకమని బీఆర్ఎస్ నేత హరీష్ రావు అన్నారు. ఈ దారుణ ఉదంతం ముమ్మాటికి 'పోలీసుల హత్యలు, ప్రభుత్వ హత్యలే' అని ఆయన తీవ్ర ంగా మండిపడ్డారు. నిందితుడు రాజ్‌కు మార్‌పై మే 16నే సదరు మైనర్ బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా, వారు తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. పోలీసులు అవినీతికో లేక ఒత్తిడికో లొంగిపోయి.. ఫోక్సో కేసు నిందితుడికి 7 ఏళ్ల లోపు మాత్రమే శిక్ష పడేలా తక్కువ సెక్షన్లు పెట్టారని ధ్వజమెత్తారు. దాదాపు నెల రోజుల పాటు నిందితుడు బయట తిరుగుతున్నా పోలీసులు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేశారని, ఆ గ్యాప్‌లోనే అతను కోర్టు నుండి ముందస్తు బెయిల్ (యాంటిసిపేటరీ బెయిల్) తెచ్చుకుని, స్టేషన్‌లో లొంగిపోయి.. ఇవాళ ఏకంగా ఆరు ప్రాణాలు తీశాడని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి శాంతిభద్రతలను కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారని హరీష్ రావు విమర్శించారు. నైతిక విలువలు ఉంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఘోరం జరిగితే ముఖ్యమంత్రి కనీసం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించలేదని, ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఒక ఎస్ఐ (౫×)ని సస్పెండ్ చేతులు దులుపుకుంటే సరిపోదని..

### బండి సంజయ్‌పై సంచలన

# ఆరోపణలు



**హైదరాబాద్ :** తెలంగాణ జనసేన పార్టీ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై చేసిన నిరాధార వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ నాయకుడు బేతి మహేందర్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఆయనను పార్టీ నుంచి తాత్కాలి కంగా సస్పెండ్ చేసినట్లు జనసేన తెలంగాణ విభాగం ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ వెల్లడించారు. జనసేన పార్టీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. బేతి మహేందర్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.బేతి మహేందర్ రెడ్డిపై వచ్చిన అభియోగాలపై పూర్తిస్థాయిలో నిజానిజాలు నిర్ధారించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని జనసేన స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. వ్యక్తిగత విభేదాలు లేదా వ్యక్తిగత వ్యాఖ్యలను పార్టీతో ముడిపెట్టడాన్ని సహించబోమని హెచ్చరించింది. వ్యక్తిగత వివాదాలకు జనసేనకు ఎలాంటి సంబంధం లేదని.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పేర్కొంది. రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మిత్రపక్షానికి చెందిన కేంద్రమంత్రి బండి సంజయ్‌పై నిరాధార ఆరోపణలు చేశారనే అభిప్రాయంతోనే పార్టీ ఈ చర్యకు దిగినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం, జూలై 14, 2026



# ట్రై సిటీస్ ఫ్యాషన్ కాంపిటీషన్‌లో 'మిస్టర్ వరంగల్'గా సంపెట వినీత్ కుమార్







**హనుమకొండ, జూలై 13 (సుదీక్ష న్యూస్):** ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్--హనుమకొండ--కాజీపేట (ట్రై సిటీస్) స్థాయిలో నిర్వహించిన ఫ్యాషన్ కాంపిటీషన్‌లో సంపెట వినీత్ కుమార్ విజేతగా నిలిచి 'మిస్టర్ వరంగల్' టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో ట్రై సిటీస్‌కు చెందిన పలువురు యువత పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ర్యాంప్ వాక్, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, స్టేజ్ ప్రెజెన్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని న్యాయనిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సంపెట వినీత్ కుమార్ లి'మిస్టర్ వరంగల్'లిగా ఎంపికై విజేత ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను అభినందిస్తూ, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన సంపెట వినీత్ కుమార్ను కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, పలువురు ప్రముఖులు అభినందించారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసే వేదికలుగా ఇటువంటి ఫ్యాషన్ పోటీలు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.

# రాహుల్ పిలుపుతో... ఛత్రోంకి గూంజ్

-- "ఇండియా'స్ ఎడ్యుకేషన్ సిస్టం ఐస్ ఇన్ ది ఐసీయూ

-- సేవ్ ఎడ్యుకేషన్, సేవ్ ది ఫ్యూచర్ "








**హైదరాబాద్, :** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు "ఛత్రోంకి గూంజ్" కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడిపిల్ లోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యూఐ నాయకుడు గొల్ల జాన్ అధ్యక్షతన విద్యార్థులతో ముఖాముఖి సమావేశంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ (ఎంఎల్సీ) బల్మూరి వెంకట్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షల్లో పేపర్ లీకులు చోటుచేసుకోవడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో తీవ్ర జాప్యం కారణంగా దేశ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ, చీూఖ×, ౯జ, ాజ, ాు, ాదీజ ఫ్రంటల్ విభాగాలు కలిసి "ఛత్రోంకి గూంజ్" ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



ప్రధాన డిమాండ్లు

1. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత కల్పించేలా పటిష్టమైన తనిఖీ వ్యవస్థతో బాధ్యతాయుత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.
2. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి. పేపర్ లీక్ మాఫియాతో ఆయనకు ఉన్న సంబంధాలపై సమగ్ర విచారణ చేపట్టాలి.
3. అన్ని పోటీ పరీక్షలు మరియు ప్రభుత్వ నియామకాలకు ప్రతి సంవత్సరం ముందుగానే వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలి.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయికిరణ్, సాద్విక్, ఇమ్మాన్యుయేల్, భానురెడ్డి, నవీన్, వికాస్ పాల్గొన్నారు.





# జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్



**(కూకట్ పల్లి** వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయ ఓఎస్ కు ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్న జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు ఇస్తే నష్టం లేదని తెలిపారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేయడం మంచిదే కానీ గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఎలాంటి వేతన సౌకర్యం లేని జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు స్థానికంగా ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ కొద్దిమందిగా ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు నాగార్జున, షబ్బీర్, చందు, నాగరాజు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం: ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

- 22 రిజర్వాయర్లను నింపి 38.16 టీఎంసీల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తాం
- కన్నాయిగూడెం మండలంలో మంత్రుల బృందం ప్రాజెక్టు పనుల పరిశీలన

**ములుగు, జూలై 13 (సుదీక్ష న్యూస్):** దేవాదుల ఎత్తిపోతల పథకానికి నిధుల కొరత లేకుండా అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. 38.16 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించి, 22 రిజర్వాయర్లను నింపి దేవాదుల ఆయకట్టుకు సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సోమవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వస్సల్ టోప్పో తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రులు సమక్క సారలమ్మ బ్యారేజీ వద్ద గోదావరి నీటి ప్రవాహం, దేవాదుల ప్రాజెక్టు వాటర్ పాయింట్, పంపింగ్ మోటార్ల పనితీరు, ఎత్తిపోతల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టు పురోగతి, భూసేకరణ, పెండింగ్ పనులు, సాగునీటి సరఫరాపై చర్చించారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూసేకరణను వేగవంతం చేసి ప్రాజెక్టు పనుల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని, పెండింగ్ బిల్లులను ఇప్పటికే విడుదల చేసినట్లు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేవాదుల ప్రాజెక్టులో 10 పంపుల్లో 7 పనిచేస్తున్నాయని, మరో రెండు రోజుల్లో అన్ని 10 పంపులను పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన రూ.194 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు చేపడుతున్నామని, భూసేకరణను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా సుమారు 6.14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్లు, ఇంజినీరింగ్ , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# వియత్నాం పడవ ప్రమాద ఘటన హైదరాబాద్ చేరుకున్న 16 మంది తెలుగు పర్యాటకులు


హైదరాబాద్ :వియత్నాం ఫూ క్వాక్ ద్వీపంలో జరిగిన ఘోర పడవ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన 16 మంది తెలుగు పర్యాటకులు విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. మొబైల్ సంస్థ లావా తమ డిస్ట్రిబ్యూటర్ల కోసం ఏర్పాటు చేసిన వియత్నాం విహారయాత్ర తీవ్ర విషాదాన్ని నింపింది. పడవ బోల్తాపడిన ఘటనలో 15మంది భారతీయులు ప్రాణాలు కోల్పోగా, రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఉన్నారు.హిందూపురం వాసి నల్లపేట రవితేజ, కడపకు చెందిన శ్రీధర్, మచిలీపట్నం వాసి గెల్లి జయలక్ష్మి మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వియత్నాం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జయలక్ష్మి భర్త కిషోర్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. మృతదేహాలను ప్రస్తుతం హోచిమిన్ సిటీకి తరలించారు. రాయబార కార్యాలయ ఫార్మాలిటీస్ పూర్తి కాగానే, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ పర్యవేక్షణలో మృతదేహాలను భారత్‌కు తీసుకురావడానికి అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు.ఇలా విషాదాంతమవుతుందని ఊహించలేదు : విహారయాత్రకు



వియత్నాం వెళ్లిన విజయవాడకు చెందిన లావా కంపెనీ మొబైల్ డిస్ట్రిబ్యూటర్ మహిపాల్ క్షేమంగా విమానంలో హైదరాబాద్?కు చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం వియత్నాంలో బయలుదేరిన పలు జిల్లాలకు చెందిన డిస్ట్రిబ్యూటర్ల బృందంలో మహిపాల్ కూడా ఉన్నారు. వీరు ఆదివారం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి అందరూ వారి స్వస్థలాలకు బయలుదేరి వెళ్లారు.మహిపాల్ అర్ధరాత్రి బస్సు ఎక్కి విజయవాడకు బయలుదేరారు. బోటు ప్రమాదం జరిగిన సమయంలో పడవలో ఉన్నట్లు తెలిపారు. తన పడవ సుమారు 400 మీటర్ల దూరంలో ఉందని, కళ్ల ముందే ఆ పడవ తిరగబడిం దన్నారు. అది డిస్ట్రిబ్యూటర్లదని ఊహించలేదని తెలిపారు. సమీపంలోని వారిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఆ పడవలో ఉంది మా వాళ్లే అని తర్వాత తెలిసిందన్నారు. అక్కడి పరిస్థితి చూసి నాకు గుండె ఆగినంత పనైందన్నారు.అత్యవసర వైద్యం సకాలంలో అందలేదని, దీని వల్ల ఎక్కువ మరణాలు సంభవించాయన్నారు. తనతో పాటు మచిలీపట్నం నగరానికి చెందిన దంపతులు కిషోర్, జయలక్ష్మి వచ్చారు. వీరిలో జయలక్ష్మి మరణించడం, కిశోర్ ఇంకా ఐసీయూలోనే ఉండడం బాధగా ఉందన్నారు. నేను బయలుదేరే సమయంలో కూడా కిషోర్ ఆరోగ్యం గురించి వాకబు చేశానని, ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నారన్నారు. ఎంతో ఆనందంగా యాత్రకు వెళ్లాం. ఇలా విషాదాంతమవుతుందని ఊహి ంచలేదు. అని గద్గద స్వరంతో మహిపాల్ వివరించారు. అసలేం జరిగిందంటే? : వియత్నాంలో అతిపెద్ద దీవి ఫూ క్వాక్ పర్యాటక ఆకర్షణల్లో ఒకటి. ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడంతో తమ డిస్ట్రిబ్యూటర్లను లావా మొబైల్ సంస్థ వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. 36 మందితో ఉన్న స్పీడ్‌బోటులో నలుగురు సిబ్బంది కాగా, 32 మంది భారతీయ పర్యాటకులు ఉన్నారు. సంతోషంగా సాగిపోతున్న వారి ప్రయాణంలో రాకాసి అలల రూపంలో మృత్యువు కబళిం చింది. తిరిగి వస్తుండగా తీరానికి 400 మీటర్ల దూరంలో బోటు ఒక్కసారిగా తిరగబడింది. ఈ దుర్ఘటనలో 15 మంది భారతీయులు జలసమాధి అయ్యారు. మృతుల్లో 13 మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. 21 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచా రం.మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు: పడవ బోల్తా పడిన దుర్ఘటనలో ఏపీకి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులు మచిలీపట్నానికి చెందిన గెల్లి జయలక్ష్మి, కడపకు చెందిన ముడియం శ్రీధర్, సత్యసాయి జిల్లా వాసి నల్లపేట రవితేజ ఉన్నారు. వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. జయలక్ష్మి భర్త గెల్లి కిషోర్ పరిస్థితి విషమంగా ఉంది.

# శుభాంశు శుక్లాను యువత ఆదర్శంగా తీసుకోవాలి


హైదరాబాద్, జులై 13 : భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, వ్యోమగామి శుభాంశు శుక్లాను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పిలుపునిచ్చారు. 41 ఏళ్ల విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారని కొనియాడారు. (సోమవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుభాంశు శుక్లా రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకాన్ని సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడారు.శుభాంశు శుక్లా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు.. మిషన్‌లో పైలట్‌గా పాల్గొని శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ఆయన రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకంలో అంతరిక్ష యాత్రలో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పొందుపరిచారని తెలిపారు. శుభాంశు శుక్లా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి




దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని సీపీ సజ్జనార్ ఆకాంక్షించారు.యువత కోసం ఈ పుస్తకాన్ని రచించాను: శుభాంశు శుక్లాఅంతరిక్షం వరకు తన ప్రయాణం వెనుక ఉన్న అనుభవాలను దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు శుభాంశు శుక్లా తెలిపారు. హైదరాబాద్‌లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకుంటే ఎలాంటి లక్ష్యం అయినా సాధించవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శుభాంశు శుక్లా సమాధానాలు ఇచ్చారు. అంతరిక్ష యాత్రకు సంబంధించిన తన అనుభవాలను వారితో పంచుకున్నారు.

# షాబాద్ ఆరుగురి హత్య కేసు నిందితుడు రాజ్ కుమార్ మృతి

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ () షాబాద్ హత్యల కేసు నిందితుడు రాజ్ కుమార్ మృతి చెందాడు. కొత్తూరు మండలం పంజర్లలో రాజ్ కుమార్ మృతదేహం లభ్యమైంది. రాజ్‌కుమార్ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమందించారు. స్థానికులు రాజ్ కుమార్ మృతదేహం దగ్గర పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. రాజ్ కుమార్ మేనమామ ఊరిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.షాబాద్‌లో రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురుని నరహంతకుడు రాజ్‌కుమార్ వరుసగా హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా.. ఈ మారణహోమాన్ని సృష్టించిన రాజ్ కుమార్ ఆచూకీ కోసం పోలీసులు ఇప్పటికే ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. మరోవైపు నిందితుడిని పట్టిస్తే రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని కూడా



ప్రకటించారు.పోక్సో కేసులో బెయిల్ పొంది యథేచ్ఛగా తిరుగుతున్న రాజ్‌కుమార్ పగబట్టి చేసిన ఈ ఘాతుకం కలకలం రేపింది. రెండు గంటల్లో ఏకంగా ఆరుగురిని హతమార్చడం రాజధాని శివారులోని షాబాద్‌ను కుదిపేసింది. కేసు పెట్టిన బాధిత బాలిక కుటుంబాన్ని, ప్రశ్నించిన తన కుటుంబాన్ని సైతం ఆ ఉన్మాది గొంతులు కోసి హతమార్చడం రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది.

# కార్మిక కుటుంబాల పిల్లలకు స్కాలర్‌షిప్స్ దరఖాస్తులు షురూ

ప్రతి ఏటా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ బోర్డుతో కలిసి కార్మికుల పిల్లలకు వార్షిక ఉపకార వేతనాలను అందిస్తాయి. మైనింగ్, బీడీ తయారీ, సినిమాతో పాటు ఇతర కార్మిక రంగాల్లో పని చేసే కుటుంబాలకు చెందిన పిల్లలు దీనికి అర్హులు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ కథనంలో చూద్దాం.ప్రీ-మెట్రిక్ అంటే 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న వారు. అలాగే పోస్ట్-మెట్రిక్ అంటే ఇంటర్మీడియట్, డిగ్రీ వృత్తిపరమైన కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు దీనికి అర్హులు.విద్యార్థి 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులైతేనే అర్హత లభిస్తుంది.దూర విద్య ద్వారా చదువుతున్న విద్యార్థులకూ ఇది వర్తిస్తుంది.విద్యార్థులు గుర్తింపు పొందిన విద్యా సంస్థలో చేరి ఉండాలి.తల్లిదండ్రులు లేదా సంరక్షకులు సంబంధిత రంగంలో కనీసం ఆరు నెలల పని అనుభవం కలిగి ఉండాలి. వారికి నెలవారీ



ఆదాయ పరిమితి రూ.10 వేలు ఉండాలి.రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం ఇదే! : మొదటగా నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌ను సందర్శించాలి. అందులో స్టూడెంట్ అనే విభాగంపై క్లిక్? చేయాలి. ఆ తర్వాత వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)పై క్లిక్ చేయాలి. అనంతరం మొబైల్ నంబర్, ఓటీపీ, క్యాప్చా కోడ్?ను ఎంటర్? చేయాలి. అలాగే ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. మెసేజ్ ద్వారా ఓటీఆర్ నంబర్ అందుతుంది. ప్రీ మెట్రిక్? వారు ఆగస్టు 31లోగా అప్లై చేసుకోవాలి. అలాగే పోస్ట్ మెట్రిక చదివే వారు అక్టోబరు 31లోగా రిజిస్టర్ చేసుకోవాలి. ంఎష్ట్రశీశ్రీఖతీ-ంష్ట్రఐజూ. ష్ట్రశీజ. ఱఅ అనే వెబ్‌సైట్‌కి వెళ్లి రిజిస్టర్ చేసుకోవాలి.ఉపకారవేతనాలు ఇవే! : 1 నుంచి 4వ తరగతి చదివే విద్యార్థులకు రూ.1000 అందిస్తారు. 5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ.1500. 9-10వ తరగతి విద్యార్థులకు రూ.2,000 ఇస్తారు. ఇక ఇంటర్మీడియట్ చదివే వారికి రూ.3000, డిగ్రీ, ఐటీఐ, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేసే వారికి రూ.6000 చొప్పున అందిస్తారు. అలాగే బీటెక్, బీఏఎంఎస్ చేసే వారికి రూ.25 వేల ఉపకార వేతనం ఇవ్వనున్నారు.పీఎం ఉచ్చతర్ శిక్షా ప్రోత్సాహన్ స్కాలర్‌షిప్ : పీఎం ఉచ్చతర్ శిక్షా ప్రోత్సాహన్ అనేది విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఒక ప్రధాప్రోత్సాహన్ అనేది విద్యా మంత్రిత్వ శాఖలోని న స్కాలర్‌షిప్ పథకం. దీని కింద, దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 82 వేల మంది కొత్త విద్యార్థులను ఎంపిక చేస్తారు. గ్రాడ్యుయేషన్, పీజీ, మెడికల్, ఇంజనీరింగ్ చదివే స్టూడెంట్స్ ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ పథకం ప్రధాన లక్ష్యం విద్యార్థుల రోజువారీ విద్యా అవసరాలను తీర్చడం. అర్హత గల విద్యార్థులు నేషనల్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసేందుకు అక్టోబర్? 31, 2026 చివరి తేదీ

# మత్తుకు అలవాటు పడి - విక్రయదారుల అవతారం : పారిశ్రామిక వాడల్లో గుప్పుమంటున్న గంజాయి

మహబూబ్‌నగర్ జిల్లా:మాదక ద్రవ్యాల వినియోగం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అంతటా పెరుగుతోంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో గంజాయి వాడకం ఎక్కువగా ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశ్రమలు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నాయి. జడ్చర్లలో సెజ్ ఉండటంతో అక్కడ వివిధ రాష్ట్రాల వారు ఉంటున్నారు. వారిలో గంజాయి పీల్చేవారి సంఖ్య అధికంగా ఉంది. దాంతో ఆ ప్రాంతం అంతా మత్తులో తూలుతోంది.3, 5, 10 గ్రాముల వరకు ప్యాకెట్ల రూపంలో : ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతుంది. ఈ ప్రాంతం గుండా ప్రయాణించే వ్యక్తులు తమ స్వస్థలాల నుంచి తిరిగి వచ్చేటప్పుడు గంజాయిని వెంట తెచ్చుకుంటారు. 3, 5, 10 గ్రాముల వరకు ప్యాకెట్ల రూపంలో తయారు చేసి గ్రాముకు రూ.100 నుంచి రూ.150 చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. అమ్మేవాళ్లు అటు పరిశ్రమలో పని చేస్తూ, ఇటు గంజాయి వ్యాపారం చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంత యువత, విద్యార్థులు దీనికి బానిసలుగా మారుస్తున్నారు.గంజాయి



దందాలో మహిళలు : ఈ గంజాయి దందాలో మహిళలు కూడా పాల్గొంటున్నారు. జడ్చర్ల బస్టాండులో మే 11న ఆబ్కారీ శాఖ తనిఖీల్లో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అయితే పట్టుబడ్డ మహిళలిద్దరూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారుగా గుర్తించారు. అక్కడ నుంచి తెచ్చి ఇక్కడి పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.అలవాటు పడి విక్రేతలుగా అవతారం : ఈ ప్రాంతానికి వచ్చి పని చేస్తున్న కార్మికుల్లో 80 శాతం పైగా బిహార్?, ఒడిశా, పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన వారే ఉన్నారు. వీరంతా జడ్చర్ల, రాజాపూర్, బాలానగర్ అలాగే మహబూబ్‌నగర్ ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పని చేస్తున్నారు. మొత్తం 50 నుంచి 70 వేల వరకు ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. ఈ కార్మికులు సమీప పట్టణాలు, గ్రామాల్లో అద్దెకు ఉంటున్నారు. అయితే వీరు మొదట గంజాయికి అలవాటు పడి, ఆ తర్వాత విక్రేతలుగా అవతారమెత్తుతు న్నారు5 మండలాల్లో 18 కేసులు :బాలానగర్ ప్రాంతంలో గత ఆరు నెలల్లో రెండు కేసులు నమోదయ్యాయి. దీంట్లో 3.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు సందర్భాల్లోనూ బిహార్‌కు చెందిన వ్యక్తులే పట్టుబడ్డారు. రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లిలో బిహార్‌కు చెందిన కార్మికుడు గంజాయి విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. అతని దగ్గర కిలోకు పైగా సరకు స్వాధీనం చేసుకున్నారు. రాజాపూర్?లోనే ఒడిశాకు చెందిన మరో కార్మికుడిని అదుపులోకి తీసుకున్నారు.జడ్చర్లలో గడిచిన ఆరు నెలల్లో 6 గంజాయి కేసులు నమోదు అయ్యాయి. దాంట్లో 7.80 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీటిలో నాలుగు కేసుల్లో పట్టుబడ్డ నిందితులు ఇతర రాష్ట్రాల వారిగా గుర్తించారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, రాజాపూర్ మండలాల్లో ఆర్నెళ్లలో 18 కేసులు నమోదయ్యాయి.ప్రత్యేక బృందాలతో తనిఖీలు : పారిశ్రామిక ప్రాంతాల్లో తరచూ తనిఖీలు చేపడుతున్నామని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిపై అవగాహన , కౌన్సెలింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు.

# 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్ :కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు సర్ పై అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఓట్లు పోకుండా చూసుకోవాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ కోరారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సర్‌పై తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియను పరిశీలించామని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ సరిగ్గా జరగలేదని, సర్‌పై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని వెల్లడించారు. ఫారాల పంపిణీ అనుకున్న విధంగా జరగాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒకే రోజు సమగ్ర కుటుంబ సర్వే చేశారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు 37 శాతం మాత్రమే ఫారాలను నింపడం పూర్తయిందని, అదనపు సమయం కావాలని బీఆర్ఎస్ కోరుతుందని అన్నారు. సర్ ప్రక్రియపై ఇప్పటికే బీఆర్ఎస్ శ్రేణుల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిందని వెల్లడించారు. బీఆర్ఎస్ అనేక సూచనలు చేసింది: కర్నె ప్రభాకర్‌బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే అనేక విజ్ఞాపన పత్రాలను ఎన్నికల సంఘానికి ఇచ్చామని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సర్ ప్రక్రియపై బీఆర్ఎస్ ఎన్నికల సంఘానికి అనేక సూచనలు చేసిందని అన్నారు. సర్‌పై పూర్తి స్థాయిలో ఎన్నికల కమిషన్ రెడీగా లేదని తెలిపారు. బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా ఉంటే ఇబ్బందులు తప్పవని, వారు ప్రతి ఇంటికి వెళ్లాలని, బీఎల్ఏలు వారికి సహకరించాలని కోరారు. దీనిపై రేపు ఎన్నికల సంఘం అధికారులను కలిసి విజ్ఞాపన పత్రం అందిస్తామని పేర్కొన్నారు. నాగర్ సాహెబ్ కుంటలో ఎండీ అస్లాం అనే వ్యక్తి తన ఓటు పోతుందనే భయంతో ఆత్మహత్య చేసుకున్నారని, ఏటూరు నాగారంలో మండల కేంద్రంలో ఫారాలు హైస్కూల్‌లో ఇవ్వాలని ఎండీవో చెప్పారని వెల్లడించారు.

# చ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్


మొయినాబాద్, జూలై 13 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఇచ్చిన మాట నిలబె ట్టుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు దప్పు కరంచంద్ రోడ్డు ప్రమాదంలో గత 20 రోజుల క్రితం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్ మీ కుటుంబానికి మేమున్నామని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. భవిష్యత్తులో పిల్లలు ఉన్నత



చదువులు చదువుకునే విధంగా వారి పేర్ల మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని కేటీఆర్ హామీ ఇచ్చాడు. కరంచంద్ కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం జులై 4వ తేదీన తన ముగ్గురు పిల్లల పేరు మీద రెండు లక్షల చొప్పున ఆరు లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేసి తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు.పిల్లల పేరు మీద చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనికెపల్లి గ్రామంలో కరంచంద్ కుటుంబ సభ్యులను కలిసి అందజేశారు. దీందతో కరంచంద్ భార్య, పిల్లలు ఫోన్ ద్వారా కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి రూ. 20 వేలు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు కోట్ల నరోత్తం రెడ్డి రూ.25 వేలు కరంచందు కుటుంబానికి అందించాటు.అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కరంచంద్ బీఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతూ సోషల్ మీడియా వారియర్ గా పనిచేసేవాడని తెలిపారు. బీఆఆర్ఎస్ కార్యకర్తలు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఓఆర్‌ఆర్‌పై అడ్డదిడ్డంగా నడిపే వాహనాలకు చెక్- 16 అంశాలపై ట్రాఫిక్‌ను పర్యవేక్షించనున్న'కెమెరా'

హైదరాబాద్: ఓఆర్‌ఆర్‌పై లేన్ల గందరగోళం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు వాహనదారులు అవగాహన లేకుండా ఒక్కసారిగా 80 కిలోమీటర్ల లైన్ నుంచి 120 కిలో మీటర్ల లైనులోకి వెళు ్తండటం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. కొన్నిసార్లు వేగంగా వెళ్లే వాహనాన్ని అకస్మాత్తుగా నిలుపు తుండటం వల్ల కూడా ప్రమాదాలు సంభవిసు ్తన్నాయి. ఇలా ఓఆర్‌ఆర్‌పై అడ్డదిడ్డంగా వాహనాలు నడిపే వారికి ఇక చెక్‌పెట్టనున్నారు. ఏఐతో చెక్ : అతివేగం, అకస్మాత్తుగా లేన్లు మారడం, ఓఆర్‌ఆర్‌పై వాహనాల నిలుపుదల వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు,



హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డు గ్రోత్ కారిడార్ ఆధ్వర్యంలో చర్యల కు ఉపక్రమిం చారు. ఏఐ ఆధారిత మల్టీ వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్ (ఎంవీడీఎస్)ను అందు బాటులోకి తెచ్చారు. తరచూ ప్రమాదాలు, ఉల్లంఘనలు జరిగే 14 ప్రాంతాల్లో శంషాబాద్ నుంచి మేడ్చల్ వరకు దాదాపుగా 70 కిలోమీటర్లు పరిధిలో వీటిని ఏర్పాటు చేశారు.రెండు వైపులా నాలుగు కెమెరాలు : రియల్ టైంలో ఉల్లంఘనలకు చెక్ పెట్టడమే ఈ ఆర్టిఫిషల్? ఇంటెలిజెన్స్ కెమెరాల ప్రత్యేకత. ప్రస్తుతం ఈ వ్యవస్థను బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్‌తో పాటు రియల్ టైంలో ఈ - చలాన్ల జారీ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌తో అనుసంధానం చేస్తున్నారు. ఒక ప్రాంతంలోనే రెండు వైపులా నాలుగు కెమెరాలు ఉంటాయి. ఒక్కో కెమెరా 16 రకాల అంశాలను గుర్తిస్తుంది. ప్రత్యేక బృందం 24 గంటలపాటు పర్యవేక్షిస్తుంది. ట్రోయిస్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ పనులు చేస్తుంది. రూ. 8.26 కోట్ల నిధులను వెచ్చించి ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. వీటి సంబంధించిన నిర్వహణను కూడా ఈ సంస్థే చేపట్టనుంది.


## ఏపీ సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు.. ఓపీఎస్ ఎంపికకు వన్‌టైమ్ ఛాన్స్



**అమరావతి, జులై 13:** ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూ టరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) ఉద్యోగులకు ప్రభు త్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పాత పెన్షన్ విధా నాన్ని (ఓపీఎస్) ఎంచుకునేందుకు ఉద్యోగు లకు ఒకేసారి అవకాశంఇస్తూ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నెం.53ను(. 53) విడుదల చేసింది. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగ నియామకా లకు సంబంధించిన నోటిఫికేషన్లు వచ్చి, ఆ తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారు అర్హులుగా ఉండనున్నారు. ఈ ఉద్యోగులు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఈ ఉత్తర్వుల ప్రకారం, జీవో జారీ అయిన తేదీ నుంచి మూడు నెలల లోపు అర్హులైన ఉద్యోగులు తమ ఆప్షన్‌ను సంబంధిత అధికారులకు సమర్పిం చాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ వెల్లడించింది. ఒకసారి ఓపీఎస్ లేదా సీపీఎస్‌కు సంబంధించి ఉద్యోగి ఎంచుకున్న ఆప్షన్‌ను మార్చుకునే అవకాశం ఉండదని ప్రభుత్వం పేర్కొంది. గడువులోపు ఎలాంటి ఆప్షన్ ఇవ్వని ఉద్యోగులు యథావిధిగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) పరిధిలోనే కొనసాగుతారని జీవోలో స్పష్టం చేసింది. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 53ను ఆర్థిక శాఖ అధికారికంగా విడుదల చేసింది.

# ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నేడు కీలక ఘట్టం - 117 కొత్త గేట్ల ఏర్పాటుకు శంకుస్థాపన

**గోదావరి జిల్లా:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల జీవనాడి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ రెండు శతబ్దాల చరిత్ర ఉన్న ఈ బ్యారేజీకి నేడు కొత్త కళ రానుంది. దెబ్బతిన్న 117 గేట్ల స్థానంలో కొత్త గేట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. భావి తరాలకు భరోసా ఇచ్చేందుకు అత్యాధునిక హంగులతో వీటిని రూపొందించనున్నారు. ధవ ళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ ప్రాజెక్ట్ గోదావరి రైతు గుండె చప్పుడు. డెల్టా ప్రాంతాల జీవన రేఖ. లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసిన ఈ ప్రాజెక్టు ఆధునిక హంగులు సంత రించుకోనుంది. దాదాపు 152.95 కోట్లతో బ్యారేజీని మరింత సురక్షితంగా తీర్చిదిద్దే ప్రతిష్టాత్మక పనులకు నేడు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. దెబ్బతిన్న 117 గేట్ల స్థానంలో అత్యాధునిక గేట్లు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. డాక్టర్



బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పిచ్చుకలంక గేట్ నంబర్ 1 వద్ద ఈ పనులు ప్రారంభిస్తారు. ప్రాజెక్టు పనులను రెండు పార్టులుగా ప్రభుత్వం విభజించింది.పార్ట్ -1కు 130.42 కోట్లు, పార్ట్ -2కు 22.53 కోట్లు ఖర్చు చేయనుంది. 17 పాత గేట్లను అత్యాధునికంగా మార్చడంతో పాటు 12 హెడ్ స్లూయిజ్ గేట్ల బాటమ్ టియర్ షట్టర్లకు మరమ్మ తులు చేయనున్నారు. 175 క్రస్ట్ గేట్లకు కొత్త రబ్బరు సీల్స్, 734 రోలర్ బేరింగ్స్ కొత్తవి అమర్చుతారు. 197 గేట్లకు వైర్ రోప్స్ మార్పు, సౌండ్ బ్లాస్టింగ్, పెయింటింగ్ పార్ట్ -1 కింద చేయనున్నారు. 102 మాస్టర్ కంట్రోలర్ ప్యానెళ్లు, 175 గేట్లకు ఎలక్ట్రికల్ కేబుల్స్ - వైరింగ్ పార్ట్ -2 కింద చేయనున్నారు.58 గేట్లకు 31.77 కోట్లతో మరమ్మతులు : నిరంతర వినియోగం, భారీ వరదల ఒత్తిడి వల్ల ధవళేశ్వరం ప్రాజెక్టుకు ఆధునికీకరణ అవసరమని నిపుణుల కమిటీ సూచించింది. దీంతో 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆధునికీకరణకు శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టుకు చేపట్టాల్సిన పనులకు రూపకల్పన చేసి శరవేగంగా పూర్తి చేసింది. బ్యారేజీలో అప్పటికే దెబ్బతిన్న 58 గేట్లకు 31.77 కోట్లతో మరమ్మతులు చేసింది. తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను కొనసాగించకపోగా నిర్వహణకు పైసా నిధులు ఇవ్వలేదు. దీంతో దెబ్బతిన్న గేట్ల నుంచి సాగునీరు సముద్రం పాలైంది. ఫలితంగా చివరి ఆయకటుకొనసాగించకపోగా నిర్వహణకు పైసా నిధులు రైతులకు సాగునీరు అందక రైతులు అనేక కష్టాలు పడ్డారు.ప్రాజెక్టుకు గేట్లు అమర్చే పనులను ప్రభుత్వం బెకం సంస్థకు అప్పగించింది. గతంలో ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లు ఢీకొట్టి దెబ్బతిన్న గేట్లను మార్చడం సహా పలు సాగునీటి ప్రాజెక్టుల గేట్ల ఏర్పాటునూ సమర్థంగా చేశారని ఈ సంస్థకు పేరు ఉంది. ఈ పనులు పూర్తైతే గోదావరి డెల్టా సాగునీటి భద్రత మరింత బలపడనుంది.

# ఘనంగా మూడో అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు - 600 మందికిపైగా హాజరు

**అమరావతి, జులై 13:** ఒక మహిళ పుస్తకం చదివితే ఆమె జీవితం మాత్రమే మారుతుంది, అదే మహిళ కలం పట్టి పుస్తకాలను రచిస్తే సమాజమే మారుతుందని మూడో ప్రపంచ తెలుగు రచయిత్రుల మహాసభలు చాటి చెప్పాయి. తెలుగు సాహిత్యం గొప్పదనాన్ని, ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా సాగిన మహాసభలు అత్యంత వైభవంగా ముగిశాయి. మహిళల చైతన్యం, హక్కులే ప్రధాన అజెండాగా సాగిన ఈ సభల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఆరు వందల మందికిపైగా రచయిత్రులు హాజరు : సాహిత్యం అంటే కేవలం అక్షరాల సమూహం కాదు. సమాజాన్ని మార్చే శక్తి అని మూడో అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు నిరూపించాయి. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ కేబీఎన్? కళాశాల కేంద్రంగా రెండ్రోజుల పాటు జరిగిన మహాసభలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుంచి 600 మందికిపైగా రచయిత్రులు పాల్గొన్నారు.మూడ్రోజుల పాటు సాగిన సభల్లో



కథలు, సాహిత్యం, నవలలు, సామాజిక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ముఖ్యంగా మహిళలపై అనుచితంగా ప్రవర్తిం చిన, మాట్లాడిన ప్రజాప్రతినిధులను అనర్హు లుగా ప్రకటించే చట్టం, సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత పోస్టులు పెట్టేవారిని కఠిన ంగా శిక్షించే చట్టాన్ని తీసుకురావాలని రచ యిత్రుల మహాసభ తీర్మానించింది. మాతృభాష, సంస్కృతి పరిరక్షణతో పాటు, యువ రచయిత్రుల సంఖ్య పెరగాలని పేర్కొంది. ముఖ్యఅతిథిగా ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్స న్ : రచయిత్రుల ముగింపు సభకు ఏపీ మహి ళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రచనలు, పుస్తకాల ద్వారా నేటితరానికి గొప్ప సందేశాన్ని చేరవేయొచ్చన్నా రు. రచయితల కలం ఆగిపోకూడదని నిరంతరం రాస్తూనే ఉండాలని ఆకాంక్షించారు. ఎంతోమంది కవయిత్రులు తమ రచనలతో తెలుగు సాహిత్యం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని శ్రీకాకుళం అంబేడ్కర్ వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని అన్నారు. రచయిత్రులకు గౌరవం కల్పించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి హామీ ఇచ్చారు.మహిళల అభ్యున్నతి, భద్రత, గౌరవం కోసం అమలుపర చాల్సిన పది తీర్మానాలను మహాసభల్లో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ వెల్లడించారు. ఈ తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి చట్ట రూపకల్పన చేసేలా కృషి చేస్తామన్నారు. ఉత్తమ సేవలందిస్తున్న తెలుగు రచయిత్రులను మూడో అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు వేదికగా శాలువలతో ఘనంగా సత్కరించా రు."అంతర్జాతీయంగా ఉన్న 7000కు పైగా భాషలలో తెలుగు 14వ స్థానంలో ఉంది. దేశ భాషలందు తెలుగు లెస్స అని అనుకుంటున్నాం కానీ నేటి నుంచి అంతర్జాతీయ భాషలందు తెలుగు లెస్స అని అనుకోవాలి."

## సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టింగ్స్ చేస్తే కఠిన చర్యలు




**అనకాపల్లి జిల్లా, జులై 13 :** సోషల్ మీడియా లో ఇష్టమొచ్చినట్లుగా పోస్టింగ్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత (హెచ్చరిం చారు. అనకాపల్లి జిల్లాలో సైబర్, సోషల్ మీడియా కేసులు పెరిగాయని పేర్కొన్నారు. (సోమవారం) అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులను హోం మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న పీజేఆర్ఎస్ మంచి ఫలితాలను ఇస్తోందని హోం మంత్రి అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయం లో ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తున్నామని చెప్పుకొచ్చా రు. జిల్లాలో ఈ ఏడాది క్రైమ్ రేట్ 15 శాతం తగ్గిందని వెల్లడించారు. జిల్లాలో మహిళలపై చేసే దాడుల్లో క్రైమ్ రేటు 7 శాతం తగ్గిందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను నివారించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## ర్యాష్ డ్రైవింగ్ కేసు.. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి అరెస్ట్



**శ్రీకాకుళం, జులై 13:** మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు అరవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ర్యాష్ డ్రైవింగ్ కేసుకు సంబంధించి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. మూడు రోజుల క్రితం కాశీబుగ్గలో అతివేగంగా బైక్ నడిపి.. దానయ్య అనే గొర్రెల కాపరిని మాజీ మంత్రి కుమారుడు బలిగొన్నాడు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అరవ్ వ్యవహారం బయటపడింది. కుమారున్ని కేసు నుంచి తప్పించేందుకు అప్పలరాజు చేసిన డ్రామాలను పోలీసులు బయటపెట్టారు. తొలుత ఈ కేసులో సిద్ధు అనే యువకుడు తానే బైక్ నడిపి ప్రమాదం చేసినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.కేసును లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజాన్ని బయటపెట్టారు. ప్రమాదానికి ముందు సమీపం లోని పెట్రోల్ బంక్‌లో అరవ్ పెట్రోల్ పోయిం చుకున్న వీడియోలూ బయటపకు వచ్చాయి. అలాగే ప్రమాదం జరిగిన రోజు పలాసలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కుమారు డికి అప్పలరాజు చికిత్స చేయించారు. ఆసుపత్రి వీడియోలు బయటకు రావటంతో మాజీ మంత్రి డ్రామాలకు ఫుల్ స్టాప్ పడినట్లైంది.

# కృష్ణమ్మ ఒడికి గోదావరి జలాలు - పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల


**కృష్ణమ్మ :** గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతూ కృష్ణమ్మ ఒడికి చేరాయి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి విడుదలైన నీరు పోలవరం కుడి ప్రధాన కాల్వ ద్వారా సుమారు 175 కిలోమీటర్లు నాలుగు రోజుల పాటు ప్రయాణించి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పవిత్ర సం గమం వద్ద కృష్ణా నదిలో కలిసింది. వరుసగా 12వ ఏడాది కూడా పట్టిసీమ ఎత్తిపోతల పథకం కృష్ణా డెల్టాకు వరంగా మారి, దాదాపు 13 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీటి భరోసా కల్పిస్తోంది. ఎల్‌నినో ప్రభా వంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గడం, కృష్ణా పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల్లోకి ఆశిం చిన స్థాయిలో నీరు చేరకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడం రైతులకు ఊరటనిచ్చింది. గత బుధవారం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీటిని విడుదల చేయగా, ఆ జలాలు నాలుగు రోజుల



ప్రయాణం అనంతరం శనివారం రాత్రి పవిత్ర సంగమానికి చేరుకున్నాయి. ప్రస్తుతం సంగమం వద్ద గోదావరి ఎర్రటి జలాలు, కృష్ణా నదీ నీలిరంగు జలాలు కలిసిన దృశ్యం సందర్శకులను ఆకట్టుకుంటోంది.వర్షాభావంలో రైతులకు పట్టిసీమే ఆధారం : ఈ నెల 1వ తేదీ నుంచే కృష్ణా డెల్టాకు సాగునీటి విడుదల ప్రారంభమైంది. ప్రస్తుతం పులిచింతల బ్యాలెన్సి ంగ్ జలాశయం నుంచి కూడా నీటిని విడుదల చేస్తున్నప్పటికీ, అక్కడ కేవలం 32 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఇందులో 9 టీఎంసీలు డెడ్ స్టోరేజీగా ఉండటంతో మిగిలిన నీటినే సాగు అవసరాలకు వినియోగించాల్సి వస్తోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పట్టిసీమ రావడం డెల్టా రైతులకు ఎంతో ఊరటనిస్తోంది. వరుసగా 12 సంవత్సరాలుగా పట్టిసీమ ద్వారా సాగునీరు అందుతుండటంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్‌కు 48 టీఎంసీల నీటి లక్ష్యం : ఖరీఫ్ సీజన్‌లో నెలకు సుమారు 12 టీఎంసీల చొప్పున మొత్తం 48 టీఎంసీల గోదావరి జలాలను పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టాకు తరలించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటం, సాగునీటి కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని పంటలను విజయవంతంగా ఎవస్తోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పట్టిసీమ వస్తోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పట్టిసీమ్తోంది. గోదావరి--కృష్ణా నదుల అనుసంధానానికి ప్రతీకగా నిలిచిన పట్టిసీమ పథకం మరోసారి తన ప్రాధాన్యాన్ని చాటుకుంటూ, డెల్టా ప్రాంతంలో వ్యవసాయా నికి భరోసాగా నిలుస్తోంది."వర్షాలు లేని సమ యంలో కూడా పట్టిసీమ నుంచి నీరు రావడంతో చాలా సంతోషంగా ఉన్నాం. ఇది రైతులకు ఒక వరం. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో కూడా నీరు లేదు. ఇటువంటి పరిస్థితుల్లో గోదావరి నీరు రావడం చాలా సంతోషంగా ఉంది.

# 'ప్రశ్న'తో పాటు మరో 3 యూట్యూబ్ ఛానళ్లు - బట్టబయలవుతున్న రావణ్-వైఎస్సార్సీపీ బంధం

**అమరావతి, జులై 13:** యూట్యూబర్ రావణ్ కేసు విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రశ్న యూట్యూబ్ ఛానల్ సీఈవో గమన, వైఎస్సార్సీపీ నేత ఇంద్రసేనా నాయుడుకు కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. కొద్దిసేపు విచారించారు. రావణ్?కు ఇంద్రసేనకు ఉన్న పరిచయాలపై ఆరా తీశారు. తిరిగి వీరిని (సోమవారం) రమ్మ న్నారు. దీంతో తాజాగా కృష్ణా జిల్లా గన్నవరం డీఎస్పీ కార్యాలయానికి గమన వచ్చారు. మరో వైపు గమన సీడీఆర్‌ను పోలీసులు విశ్లేషిసు న్నారు. ఆమె ఎవరెవరితో టచ్?లో ఉంది? ఎవరి నుంచి ఎక్కువ కాల్స్ వస్తున్నాయో గుర్తించే పనిలో ఉన్నారు.ప్రశ్న యూట్యూబ్ ఛానల్ సీఈవో గమన, వైఎస్సార్సీపీ నేత ఇంద్రసేనా



నాయుడుకు కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ కేంద్ర కమిటీ సభ్యుడైన ఉమామహేశ్వరనాయుడుకు ఇంద్రసేనా నాయుడు స్వయాన సోదరుడు. బచ్చులకూరి జోసఫ్ అలియాస్ రావణ్‌తో వైఎస్సార్సీపీకి ఉన్న సంబంధాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. వీరి సంబంధాలను గుట్టు రట్టు చేసే దిశగా విచారణ సాగుతోంది. ఇప్పటికే సేకరించిన ఆధారాలను బట్టి దర్యాప్తు చేస్తున్నారు. శనివారం బెంగళూరు వెళ్లిన పోలీ సులు, ఆదివారం విచారణకు రమ్మని గమన, ఇంద్రసేనకు నోటీసులు ఇచ్చారు. వీరిద్దరూ ఆదివారం సాయంత్రం విచారణకు వచ్చారు. మహిళలను సాయంత్రం 6 తర్వాత విచారిం చకూడదన్న నిబంధనల కారణంగా ఆమెను వెనక్కి పంపించారు. ఇంద్రసేనాను మాత్రం కొద్ది సేపు విచారించారు. తిరిగి వీరిని సోమవా రం ఉదయం రమ్మన్నారు. మరోవైపు గమన సీడీఆర్‌ను పోలీసులు విశ్లేషిస్తున్నారు. అక్కడే పలు వీడియోలను చిత్రీకరించి : రావణ్‌కు ప్రశ్న యూట్యూబ్ ఛానల్‌తో పాటు మరో మూ డు ఛానళ్లు కూడా ఉన్నట్లు పోలీ సులు గుర్తిం చారు. ఇవన్నీ హైదరాబాద్ లోని వేర్వేరు ప్రాంతాల్లో నడుస్తున్నాయి. వీటిలో ప్రధానమైన ప్రశ్న ఛానల్ మాదాపూర్?లోని భాను ఎలైట్ అపార్ట్మెంట్లోని 302 ఫ్లాట్లో నడుస్తోంది. ఇక్కడే పలు వీడియోలను చిత్రీకరించి అప్లోడ్ చేస్తున్నారు. ఛానల్ కోసం గమన కూడా రావణ్?తో పాటు పలు షోలు, ఇంటర్యూలు కూడా చేసింది. ఈ ఫ్లాట్ వైఎస్సార్సీపీ నేత ఇంద్రసేనానాయడుకు చెందిందిగా పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. దీనిని మైనింగ్ కార్యలాపాల కోసం వినియోగిస్తున్నట్లు తెలిసింది.దీని వెనక ఉందా : గత వారం ఈ ఫ్లాట్లో గన్నవరం పోలీసులు సోదాలు చేశారు.

## చంద్రబాబు ప్రభుత్వానికి నిరసనగా బోడిగుండు చేయించుకున్న ఉద్యోగ సంఘం నాయకుడు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పట్ల అవలంభిస్తున్న వైఖరిని నిరిసిస్తూ ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయి స్ ఫెడరేషన్ నాయకులు వినూత్న తరహాలో నిరసన తెలిపారు.ఇచ్చిన హామీలు రెండేళ్లు దాటిపోవస్తున్నా ఇంతవరకు నేరవేర్చలేదని, ఉద్యో గులకు బోడిగుండు ను చూపిస్తున్నారని ఆరోపిస్తూ విజయవాడ నగరంలో ఫెడరేషన్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి గుండు చేయించుకుని చంద్రన్న బోడిగుండు పేరుతో నిరసన




తెలిపారు.పీఆర్సీ, డీఏలు, ఐఆర్, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెలా రూ.1500 కోట్ల మేర ఉద్యోగులకు రాఆల్సిన ప్రయోజనాలు నిలిపివేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం